క్లుప్తంగా

జిల్లా మహాసభను జయప్రదం చేయండి



సిరికొండ: జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ భవన్‌లో ఈ నెల 25న జరిగే పీవైఎల్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు సాయిలు కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం పీవైఎల్ 8వ మండల మహాసభ నిర్వహించారు. సాయిలు మాట్లాడుతూ.. స్వదేశీ పేరుతో మోదీ, ఇంటికో ఉద్యోగం పేరిట కేసీఆర్ యువతను మోసం చేస్తున్నారని తెలిపారు. నాయకులు మార్క్స్, ఎల్లయ్య, గంగారెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



నిజామాబాద్‌నాగారం: నగరంలో శుక్రవారం నేషనల్ హైవే అథారిటీ అధికారులు తారు రోడ్డు పనులు ప్రారంభించారు. గతంలో రోడ్డును పైపులైన్ కోసం తవ్వి మరమ్మతులు చేశారు. తాజాగా నేషనల్ హైవే అథారిటీ ఆధ్వర్యంలో రూ. 2కోట్లతో రోడ్డు పనులు ప్రారంభించారు. రైల్వే కమాన్ నుంచి కృష్ణమందిర్ వరకు రెండు వైపులా 1.8కిలో మీటర్ల వరకు రోడ్డు పనులు చేపట్టారు. ఇప్పటికే పనులు రైల్వేకమాన్ నుంచి కంఠేశ్వర్ బైపాస్ వరకు పూర్తిచేశారు. మిగత పనులు కూడా పూర్తి చేయనున్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో శుక్రవారం ఏబీఎస్‌బీ విద్యార్థి సంఘం 73వ వార్షికోత్సవ పోస్టర్లను సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. అఖిలభారత విద్యార్థి బ్లాక్ 73వ వార్షికోత్సవాన్ని ఈనెల 25న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నాయకులు రమేష్, రవి, రాజు, చరణ్, ప్రవీణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

నియామకం..



ఖలీల్‌వాడి: తెలంగాణ తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ కమిటీ అధ్యక్షులుగా దేగాం యాదగౌడ్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో శుక్రవారం రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంట్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేగాం యదాగౌడ్, ఉపాధ్యక్షుడిగా కాశీనాథం(జగిత్యాల), వెంకటేశ్వరరావు (బోధన్),ప్రధాన కార్యదర్శులుగా హన్మంతురావు(బోధన్), సురేష్(నిజామాబాద్ అర్బన్) నియమితులయ్యారు.

బీసీలకు అన్యాయం చేస్తున్నారు



ఖలీల్‌వాడి: రాష్ట్ర ప్రభుత్వం బీసీల్లో కేవలం కొన్ని కులాలకు మాత్రమే రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందిస్తామంటూ ఇతర బీసీ కులాలకు అన్యాయం చేస్తున్నారని టీటీడీపీ నిజామాబాద్ అర్బన్ కన్వీనర్ కొయేడి నర్సింలు పేర్కొన్నారు. నగరంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహలక్ష్మి పథకం కింద 3 విడతల్లో రూ.లక్ష చొప్పున ఇచ్చే మొత్తం ఏ కోసకు కూడా సరిపోదని, ప్రతి దరఖాస్తు దారుడికి రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. బీసీ నాయకులు రవి పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలపై అవగాహన



ఇందల్వాయి: టీఎస్ ఆర్టీసీ అందిస్తున్న పలు రకాల సేవలపై మల్లాపూర్ గ్రామంలో ఆర్టీసీ కంట్రోలర్ దేవిదాస్ శుక్రవారం అవగాహన కల్పించారు. దివ్యాంగులకు 50 శాతం రాయితీ, విద్యార్థులకు ఫ్రీ పాస్, టీ9 టికెట్‌లు తదితర సేవలను వివరించారు. సర్పంచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

100 మీటర్ల రోడ్డు గుంతలు

డివిజన్ వాచ్



నిర్మల హృదయ్ స్కూల్ నుంచి హమాల్‌వాడీ చౌరస్తా వరకు రోడ్డుపై ఏర్పడ్డ గుంతలు





రహదారిపై తేలిన కంకర

- అధ్వానంగా హమాల్‌వాడీ చౌరస్తా రహదారి
- నగర ప్రజలకు తప్పని ఇక్కట్లు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని నిర్మలహృదయ్ స్కూల్ చౌరస్తా నుంచి హమాల్‌వాడీ చౌరస్తా వరకు ఉన్న రోడ్డు గుంతలతో అధ్వానంగా మారింది. దీంతో నగరవాసులు ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 100 మీటర్ల దూరం ఉన్న రోడ్డుపై సుమారు వందకు పైగా గుంతలు ఏర్పాడ్డాయి. దీంతో ఇది రోడ్డేనా? అన్న భావన ప్రజల్లో కలుగుతోంది. పనుల్లో నాణ్యత పాటించకపోవడంతోనే ఇలాంటి పరిస్థితి వచ్చిందని పలువురు పేర్కొంటున్నారు.

రెండేళ్ల క్రితమే నిర్మాణం..

నగరంలోని రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో రెండేళ్ల క్రితమే ఈ రోడ్డు వేశారు. కానీ ఆర్నెళ్లు కూడా గడవకముందే రోడ్డు అధ్వానంగా మారింది. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తే రోడ్లు పదికాలాల పాటు పదిలంగా ఉంటాయి. అయితే నగరంలోని నిర్మల్‌హృదయ్ స్కూల్ చౌరస్తా నుంచి హమాల్‌వాడీ చౌరస్తాకు కేవలం 100మీటర్ల దూరం ఉంటుంది. ప్రస్తుతం ఈ దారిలో వేసిన రోడ్డుపై తారు లేచిపోయి, కంకర తేలింది. ఎక్కడిక్కడ ప్రమాదకరంగా గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనాదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతూ, రాకపోకలు సాగిస్తున్నారు.

పట్టించుకోని అధికారులు..

నగర నడిబొడ్డునఉన్న ఈ రోడ్డు అధ్వానంగా మారినా అధికారులు స్పందించడం లేదు. కేవలం ప్రధాన రహదారుల మీద మాత్రం తారుమీద తారు వేస్తున్నారు. అధ్వాన రోడ్లను మాత్రం పట్టించుకోవడం మానేశారు. ఇదే ప్రాంతంలో ఆర్డీవో కార్యాలయం కూడా ఉంది. కేవలం అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల స్థానికులు, వాహనాదారులు నానా అవస్థలు పడుతున్నారు. మున్సిపల్ కమిషనర్, ఎమ్మెల్యే దృష్టిసారిస్తేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అటెన్షన్ ప్లీజ్.. తవ్వారు.. వదిలేశారు..



పైప్‌లైన్ మరమ్మతుల కోసం రహదారి పక్కన తవ్విన గుంత

నిజామాబాద్‌నాగారం: నగరంలో పులాంగ్ నుంచి వర్నిరోడ్‌కు వెళ్లే రహదారిపై ఇటీవల మున్సిపల్ పైప్‌లైన్‌కు లీకేజీ కావడంతో తవ్వారు. కానీ మరమ్మతులు చేయాల్సిన ఇంజనీరింగ్ సిబ్బంది, అధికారులు పట్టించుకోవడం మానేశారు. నెల రోజులుగా గుంతలో నీళ్లు అలాగే లీకేజీ కావడంతో నీరు రోడ్డు మీదకు ప్రవహిస్తున్నాయి. సంబంధిత వాటర్ వర్క్స్ ఏఈ, ఏరియా ఇన్‌చార్జిలకు స్థానికులు పలుమార్లు ఫోన్లు చేసిన పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: ఇనాయత్ కరీం, మున్సిపల్ ఏఈ

ఫోన్ నంబర్ : 7815957053

ఉపా చట్టాన్ని రద్దు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న ప్రజాపంథా నాయకులు

డిచ్‌పల్లి: తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మేధావులు, ప్రొఫెసర్లపై పెట్టిన ఉపా చట్టాన్ని రద్దు చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం ఆర్ఐ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాపంథా నిజామాబాద్ రూరల్ సబ్ డివిజన్ కార్యదర్శి సాయగౌడ్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ హరగోపాల్, కాశీంలతో పాటు నిజామాబాద్ జిల్లాకు చెందిన ఆల్గోట్ రవీందర్ తదితరులు 152మందిపై దేశద్రోహం కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వాలు నొక్కేస్తున్నాయని విమర్శించారు. ఉపా చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. నాయకులు మురళి, కిషన్, మోహన్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి

సిరికొండ: రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని మాజీ ఎమ్మెల్సీ, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భూపతిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతకుముందు సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. 1363 మంది ఆత్మ బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఒక కుటుంబ వశం అయిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు ఏం ఒరగబెట్టారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వచ్చే ఏడాది ఎలాగు సీఎంగా ఉండననే కేసీఆర్ తొమ్మిదేళ్లకే దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. రూరల్ ఎమ్మెల్యే తెలంగాణ ద్రోహి అని, నియోజకవర్గాన్ని అన్ని విధాలా దోచుకున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 18 ఏళ్లు నిండిన యువతులకు స్కూటీల పంపిణీ, రూ. 500లకే సిలిండర్ పంపిణీ లాంటి పథకాలను అమలు చేస్తామన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేష్‌రెడ్డి మాట్లాడుతూ.. కమీషన్ల కోసం గ్రావిటీ కాలువ ద్వారా నీరందించే మంచిప్ప ప్రాజెక్టును రీడిజైన్ చేసి పైపులైన్ పేరిట కోట్లు దండుకుంటున్నారని విమర్శించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. అనంతరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని భూపతిరెడ్డి ప్రారంభించారు. పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి ఎర్రన్న, మండలాధ్యక్షుడు రవి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి సంతోష్, యూత్ అధ్యక్షుడు భూషన్‌రెడ్డి, మల్లేష్, రమేష్, ఆసిఫ్, నర్సారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

రేపు మెగా ఉచిత వైద్య శిబిరం

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో ఆదివారం సూర్య ఆరోగ్య సంస్థ, తెలంగాణ కమ్మ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు గోపాలం విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు శిబిరంలో వైద్యులు వైద్య సేవలు అందిస్తారన్నారు. కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుదర్శనం ముఖ్యఅతిథిగా హాజరువుతారన్నారు. శిబిరాన్ని ధర్మారం(బి) గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లల్లో మరమ్మతులు చేపట్టడంతో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈలు చంద్రశేఖర్, తోట రాజశేఖర్, వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని పవర్‌హౌస్, మిర్చికాంపౌండ్, తిలక్‌గార్డెన్, సుభాష్‌నగర్, బోర్గం, అర్సపల్లి, వినాయక్‌నగర్, దుబ్బ, న్యూహౌసింగ్‌బోర్డు, ముబారక్‌నగర్, గూపన్‌పల్లి సబ్‌స్టేషన్ లల్లో మరమ్మతులు ఉంటాయన్నారు. ఈనేపథ్యంలో నగరంలో నేడు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అధికారుల గైర్హాజరుపై ఎంపీపీ ఆగ్రహం



మాట్లాడుతున్న ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి

ధర్పల్లి: ప్రజల సమస్యలపై చర్చించుకోవడానికి అధికారులు రాకపోవడంతో ఎంపీపీ సారిక హనుమంతు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు సైతం పరిష్కరించకపోవడంతో ప్రజాప్రతినిధులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు వివిధ శాఖలకు చెందిన అధికారులు సభలో ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అలాగే ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులు వివరణ ఇచ్చారు. వానాకాల సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు సరిపడే ఎరువులను విత్తనాలు అందుబాటులో ఉంచామని ఏవో ప్రవీణ్ కుమార్ సభలో తెలిపారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. గతంలో ఎన్ని సార్లు చెప్పినా సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరు కాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. గైర్హాజరైన అధికారులపై కలెక్టర్ ఫిర్యాదు చేస్తామన్నారు. ధర్పల్లిలో సెంట్రల్ లైటింగ్‌తో పాటు రోడ్డు వెడల్పు పనులకు నిధులు మంజూరు చేసిన టీఎస్ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, జెడ్పీటీసీ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్, ఎంపీడీవో లక్ష్మణ్, తహసీల్దార్ గంగాసాగర్, ఎంపీవో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల బంధు అమలు చేయాలి



మోపాల్‌లో ధర్నా నిర్వహిస్తున్న దివ్యాంగులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలో దివ్యాంగుల బంధు ప్రవేశపెట్టి, అర్హులైన వారికి అమలు చేయాలని, రూ.6వేల ఫించన్ ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ డిమాండ్‌చేశారు. ఈమేరకు శుక్రవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ముట్టడి, ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ లతకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిరుపేదల దివ్యాంగులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని, ఖాళీ స్థలం ఉంటే తక్షణమే రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. స్వయం ఉపాధికి ఆర్థికసాయం అందించాలన్నారు. పరికరాలను ఆన్‌లైన్ విధానాన్ని తొలగించి, నేరుగా అందించాలన్నారు. దివ్యాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేకుంటే రాబోయే రోజుల్లో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు ఆకుల నారాయణ, బీరప్ప, సలీం, దాసు, సామిల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

శివాలయంలో మండల పూజ



డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి గ్రామంలో గల ఉమామహేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం మండల పూజ (41వరోజు) కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. వేదపండితులు శ్రౌతి రాజశేఖరశర్మ నేతృత్వంలో ఆలయ ప్రధానార్చకులు కొల్లావజ్జుల రామ్‌శ్యామ్‌శర్మ తదితరులు చండీహోమం నిర్వహించారు. సర్పంచ్ కులాచారి సతీష్‌రావు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

గ్రామదేవతలకు జలాభిషేకం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం ఆకుల కొండూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. గ్రామంలో వర్షాలు సకాలంలో కురవాలని, పంటలు సంవృద్ధిగా పండాలని కోరుతూ గంగ జలాలతో గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. వీడీసీ అధ్యక్షుడు అనిల్, కోశాధికారి రాజు, కార్యదర్శి హన్మండ్లు, చిన్న, సాయికుమార్ పాల్గొన్నారు.

రహదారులపై కేజ్‌వీల్స్ నడపొద్దు



వేల్పూర్: రహదారులపై కేజ్‌వీల్స్ నడపొద్దని వేల్పూర్ పోలీసులు గ్రామాలలో ప్రచారం చేపట్టారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు కేజ్‌వీ ల్స్ బిగించే అవకాశం ఉంటుంది. కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లు నడపడం వల్ల రూ.కోట్లతో నిర్మించిన రహదారులన్నీ చెడిపోతాయని అవగాహన కల్పించారు. ఎవరైనా నడిపితే ట్రాక్టర్లు సీజ్ చేస్తామని ఆటోకు ఫ్లెక్సీ బిగించి లౌడ్‌స్పీకర్ ద్వారా హెచ్చరిస్తున్నారు. కేజ్‌వీల్స్‌కు పట్టీలు బిగించుకొని పొలాలకు తీసుకెళ్లాలని ఎస్సై వినయ్ కుమార్ సూచించారు.

మండల సమావేశానికి ఏఈ గైర్హాజరు

ఆగ్రహం వ్యక్తం చేసిన సభ్యులు



నిలబడి నిరసన తెలుపుతున్న సభ్యులు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల మండల సర్వసభ్య సమావేశానికి ఇరిగేషన్ ఏఈ గైర్హాజరు కావడంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో చెరువు కట్టలు, చెరువు కింద తూముల గేట్లు, కెనాల్‌ల పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని, వీటి గురించి ఇరిగేషన్ ఏఈ పట్టించుకోవటం లేదన్నారు. ఏఈని ఫోన్‌లో సంప్రదించినా, సరిగా స్పందించక పోవటంతో సభ్యులు నిలబడి నిరసన తెలిపారు. నిజామాబాద్ రూరల్ మండల కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బానోత్ అనూష అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఏఈ రాకపోతే సమస్యలు ఎవరికి చెప్పాలని, ఏఈ ఖచ్చితంగా సమావేశానికి రావాలని సభ్యులు పట్టుబట్టారు. ఫోన్‌లో ఏఈ సమాధానం చెప్పకుండా ఫోన్ కట్ చేయటంతో సభ్యులు అగ్రహం వ్యక్తం చేస్తూ, ఈ అధికారి తమకు వద్దని తీర్మానం చేయాలని అన్నారు. అలాగే పలువురు సభ్యులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. తహసీల్దార్ అనిల్‌కుమార్, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, ఎంపీటీసీలు శాంతబాయి, శైలజా, సర్పంచ్‌లు వారం లక్ష్మన్‌రావు, జలంధర్‌గౌడ్, శేఖర్‌గౌడ్, అశోక్, ఉమ్మెడ సురేందర్, శ్రీనివాస్‌రెడ్డి, హరిచంద్, అనూష పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,500	వెండి (కిలో)	72,700
22 క్యారెట్స్	55,777		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్డ్	240
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	క్యాప్సికం	40	60
బెండకాయ	25	50	గాజరుగడ్డ	30	50
బీరకాయ	40	60	పచ్చిమిర్చి	60	80
దొండకాయ	20	40	దోసకాయ	20	40
బీర్నిసుకాయ	100	130	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	15	30
వంకాయ	30	50	గోబిపువ్వు	40	60
పాలకూర	30	50	బీట్‌రూట్	30	50
మెంతికూర	70	90	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	60	80	చిక్కుడుకాయ	50	70
పుదీనా	50	70			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	1920 హర్రర్ ఆఫ్ ది హార్ట్-10.50 1.30,10.15 భీమదేవరపల్లి బ్రాంచి -4.30 అశ్విన్స్ -7.30
స్క్రీన్-2	ఆదిపురుష్(తెలుగు) -10.30
స్క్రీన్-3	ఆది పురుష్(తెలుగు)- 12.40,3.50 ,7.10,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆదిపురుష్(తెలుగు) 3డీ - 11.15,3.00 6.45,10.30
స్క్రీన్-2	-ఆదిపురుష్(తెలుగు)3డీ -10.15 2.00 5.45 9.30
స్క్రీన్-3	భీమదేవరపల్లి బ్రాంచి (తెలుగు)- 11.10,7.10 1920 హర్రర్ ఆఫ్ ది హార్ట్ (హిందీ)-2.05,10.05 ఎలిమేట్(ఇంగ్లీష్)2డీ -4.50
స్క్రీన్-4	కుట్ర(తెలుగు)-1.20 ది ఫ్లాష్(ఇంగ్లీష్)-3.45 భారీ తార ఘనా -(తెలుగు)-6.55 అశ్విన్స్(తెలుగు)-10.00
దేవి	అశ్విన్స్(తెలుగు)
నటరాజ్	1920 హర్రర్ ఆఫ్ ది హార్ట్(తెలుగు)
లలితామహల్	మను చరిత్ర
విజయ్	ఆది పురుష్ (తెలుగు)

సంక్షిప్తం

ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి, ఖాళీ పోస్టులను భర్తీచేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈనెల నుంచి పాఠశాలలు ప్రారంభమైనందున వెంటనే తగిన చర్యలు చేపడితే విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు.

శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకుంటాం



సిరికొండ: తెలంగాణ అమరుడు, నిజామాబాద్ జిల్లాలో మలి దశ ఉద్యమాన్ని రేకెత్తించిన చాకలి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఆయన శుక్రవారం పరామర్శించారు. నాయకులు రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ఎర్రన్న, రమేష్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకురాలు విజయకు నివాళి

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని అంబేడ్కర్ కాలనీకి చెందిన ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం నాయకురాలు విజయ ఇటీవల మరణించారు. గురువారం ఆమె ఇంటి వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నాగభూషణం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నాయకులు శ్రీనివాస్, రమేష్, సునీల్, భూమన్న తదితరులు ఉన్నారు.

నిబంధనలు పాటించని బడిపై చర్యలు తీసుకోండి

సుభాష్‌నగర్: నిబంధనలు పాటించని నగరంలోని విజ్ఞాన్ హైస్కూల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు డిమాండ్‌చేశారు. ఈమేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ చిత్రామిశ్రాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు దాసారపు కుమార్, తాడిమల్ల సందీప్‌కుమార్, జిల్లా కోశాధికారి సంజీవ్, కెప్టెన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకురాలు వేదశ్రీ కి డాక్టరేట్



నిజామాబాద్ సిటీ: సమాజ సేవకురాలు అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆప్రా సంస్థ తెలంగాణ కంజ్యూమర్ రైట్స్ ప్రొటెక్టర్ వేదశ్రీ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. నిజామాబాద్ నగరం సర్సాగౌడ్ వీధికి చెందిన వేదశ్రీ చేస్తున్న సేవలకు గాను సమారిటన్ థియోలాజికల్ సెమినరీ ఐఎస్‌సీ మనం ఫౌండేషన్ వారు హైదరాబాద్ బిర్లా సెన్స్ సెంటర్‌లో గురువారం రాత్రి జరిగిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు.